## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:283 | గురువారం మే 15 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్



- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్రపతి
- పాల్గొన్న ఉపరాష్ట్రపతి, మాజీ రాష్ట్రపతి, ప్రధాని
- 2005లో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి
- సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా గవాయ్ విశేష సేవలు

న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా స్థానంలో బుధవారం 52వ సీజేఐ బీఆర్ గవాయ్ బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జస్టిస్ బీఆర్ గవాయ్ చేత ప్రమాణం చేయించారు. సీజేఐగా బీఆర్ గవాయ్ ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనర్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పేజి 2లో

## నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!



- ఒడిశాలోని పరదీప్ పోర్టుకు వచ్చిన ఓ నౌకలో 21 మంది పాక్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఓడరేవుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఒడిశాలోని పరదీప్ పోర్టు కు వచ్చిన ఓ షిప్ కలకలం రేపింది. అందులో 21 మంది పాకిస్థాన్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడమే అందుకు కారణం. 2లో

## మన భార్గవాస్త్రం సిద్ధం.. శత్రు డ్రోన్ల దండుకు గండం..!

డ్రోన్ల సమూహాన్ని పక్కాగా ఛేదించే స్వదేశీ కౌంటర్ డ్రోన్ సిస్టమ్ 'భార్గవాస్త్ర'ను విజయవంతంగా పరీక్షించారు. 2లో




# వరంగల్‌లో అందాల అతివల సందడి




- సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
- వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన

# సంపద సృష్టించాలి..

## ప్రజలకు అందించాలి: ఏపీ సీఎం చంద్రబాబు

- ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యం పనులను సులభతరం చేస్తుంది.
- రహదారి మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయి.
- సంపదను సృష్టించి ప్రజలకు అందించడం లక్ష్యం.
- పేదరికం లేని సమాజాన్ని లక్ష్యంగా చేసుకున్నారు.
- రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం.
- నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.
- సాంకేతికత అందరికీ అందుబాటులో ఉంది.

విజయవాడ: ప్రపంచంలో యువత ఎక్కువగా ఉండేది భారత్‌లోనే అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థిక సంస్కరణలతో ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం వచ్చిందని చెప్పారు. అప్పుడప్పుడే వస్తున్న ఐటీని సద్వినియోగం చేసుకున్నామన్నారు. విజయవాడలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెక్ ఏఐ కాంక్లేవ్‌కు సీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఏ పనైనా సులువుగా చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో ఎక్కడ చూసినా రహదారులు గుంతలతో కనిపించేవి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రోడ్లను చక్కగా నిర్మించారు. ఇప్పుడు ఎక్కడ చూసినా జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతోంది. సంపద సృష్టించాలి.. ప్రజలకు అందించాలి. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తున్నాం. నేను ఎప్పుడూ విద్యార్థిగానే ఉంటా.. అనునిత్యం కొత్త విషయాలు తెలుసుకుంటా. సాంకేతికత ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది.




## కాల్పుల విరమణలో మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరం: ఎంఏ బేబీ

ఉగ్రవాదాన్ని అణచివేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




హైదరాబాద్: ఉగ్రవాదాన్ని అణచివేయాలని సీపీఎం ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భారత్-పాక్ కాల్పుల విరమణపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటన చేయడంపై ఆయన అభ్యంతరం తెలిపారు. భారత్-పాక్‌ల మధ్య మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరమన్నారు. హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయం ఎంబీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి.. ఆపరేషన్ సిందూర్ వివరాలను వెల్లడించాలన్నారు.

# త్వరలోనే 'గ్రూప్స్'

## ఉద్యోగ నియామకాలు: సీఎం రేవంత్‌రెడ్డి

- ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.




## ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట



ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది.
దిల్లీ: ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. మొయినాబాద్ వద్ద ప్రైవేటు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న కేసులో ఆయనకు సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.
మొయినాబాద్ భూ వ్యవహారంలో గతంలో తెలంగాణ హైకోర్టు జీవన్‌రెడ్డి పిటిషన్‌ను కొట్టేసి, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని ఆదేశించింది. హైకోర్టు తీర్పును ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సర్వోన్నత న్యాయస్థానంలో విచారణ సందర్భంగా.. ఈ వ్యవహారంలో జీవన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు బెయిల్ మంజూరు చేశారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం దర్యాప్తునకు పూర్తిగా సహకరించాల్సిందని స్పష్టం చేసింది. జస్టిస్ పార్థివాలా ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు ఇచ్చింది. దర్యాప్తునకు సహకరించకపోతే విచారణాధికారులు తగిన చర్యలు తీసుకునే వెసులుబాటును సుప్రీంకోర్టు కల్పించింది. 2లో

# సంపాదకీయం

## ముగిసిన యుద్ధం మిగిల్చిన ప్రశ్నలు

గగనతలంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. యుద్ధ విమానాలు శత్రుస్థావరాలపై క్షిపణుల వర్షం కురిపించాయి. డ్రోన్‌లు పేలుడు పదార్థాలతో నిప్పులు కక్కాయి. సరిహద్దులు కాల్పులతో దద్దరిల్లాయి. కేవలం నాలుగు రోజుల్లోనే భారత్ పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం తీవ్రస్థాయికి చేరుకుంది. ఇది ఆధునిక యుద్ధతంత్రం కనుక టెక్నాలజీ సాయంతో నిర్దిష్ట లక్ష్యాలను ఛేదించగలగడం, క్షిపణులను, డ్రోన్‌లను గాలిలోనే పేల్చివేయడం వంటి అపూర్వ దృశ్యాలను మనం చూడగలిగాం. పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపిన 15 రోజుల్లోనే భారత దేశం సర్వశక్తులను మోహరించి పాకిస్థాన్‌పై దాడులు ప్రారంభించిన వైనాన్ని, పాకిస్థాన్ మనను ఎదుర్కొనే విషయంలో విఫలం కావడం స్పష్టంగా కనపడింది. ఆపరేషన్ సిందూర్ పేరిట భారత సైనిక దళాలు ప్రారంభించిన యుద్ధం మొత్తం దేశాన్నే గగుర్పొడిచేలా చేసింది. భారత మహిళల సిందూరాన్ని తుడిచివేసిన పాక్ ప్రేరిత ఉగ్రవాదులకు బుద్ధి చెప్పేందుకు తగిన పేరే పెట్టినందుకు దేశ వ్యాప్తంగా హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. 'ఉగ్రవాదులను, వారికి వెనుక ఉన్న శక్తులను మట్టిలో కలిపేస్తాం' అని ప్రధానమంత్రి చేసిన హుంకారం దేశమంతటా ప్రతిధ్వనించింది. పాకిస్థాన్ కూడా భారత్‌ను ఎదుర్కొనేందుకు సమాయత్తం కావడంతో ఈ యుద్ధం చాలా కాలం సాగుతుందని, ఈసారి భారతదేశం లాహోర్‌లో ప్రవేశించడమే కాదు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను కూడా కైవశం చేసుకుంటుందనే భావనలు అంతటా పెల్లుబుకాయి. కాని యుద్ధం ప్రారంభించిన నాలుగు రోజుల్లోనే ఉన్నట్లుండి ఇరు దేశాలు యుద్ధ విరమణను ప్రకటిస్తాయని, శతఘ్నులు, విమానాలు మూగపోతాయని ఎవరూ ఊహించలేదు. ఏదో జరగబోతుందని, ఈసారి పాకిస్థాన్‌కు మనం కనీవినీ ఎరుగని రీతిలో బుద్ధి చెబుతామని భావించిన తరుణంలో పాక్ కాల్పుల విరమణను ప్రతిపాదించడం, అందుకే ఎదురుచూస్తున్నట్లుగా మనం నాటకీయంగా అందుకు అంగీకరించడం దేశ వ్యాప్తంగా అనేకమందికి ఆశ్చర్యం కలిగించింది. నిజానికి మనమే కాల్పుల విరమణను ముందుగా ప్రతిపాదించామని, అందుకు తాము ఒప్పుకున్నామని పాకిస్థాన్ కూడా ప్రకటించింది. 2022 ఫిబ్రవరిలో రష్యా%-%ఉక్రెయిన్‌ల మధ్య ప్రారంభమైన యుద్ధం ఎంతో బీభత్సం సృష్టించిన తర్వాత ఇప్పుడిప్పుడే శాంతి బాటలోకి పయనిస్తోంది. ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య నెత్తుటి సంఘర్షణ కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది.

గతంలో ఇరాన్, ఇరాక్‌ల మధ్య యుద్ధం 8 సంవత్సరాలకు పైగా సాగింది. అమెరికా సంకీర్ణ దళాలకూ, ఇరాక్‌కు మధ్య మరో 8 సంవత్సరాలు హోరాహోరీ సాగింది. వియత్నాంపై అమెరికా యుద్ధం కూడా 20 సంవత్సరాలకు పైగా జరిగింది. మరెందుకు భారత పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం కేవలం నాలుగు రోజుల్లోనే యాంటీ క్లైమాక్స్ లాగా ఎందుకు ముగిసింది? ఈ యుద్ధం ఇలా అర్ధాంతరంగా ముగియడాన్ని బట్టే యుద్ధం గురించి స్వతంత్రంగా మనం నిర్ణయాలు తీసుకోలేమని, తీసుకున్నా దాన్ని కొనసాగించలేమని అర్థమవుతుంది. ఈ యుద్ధ విరమణను భారత పాకిస్థాన్ దేశాలు తమంతట తాము ప్రకటించాయని అనుకోవడానికి ఏ మాత్రం వీల్లేదు. ఉన్నట్లుండి కత్తులు ఒరల్లోకి చేరిపోవడం యాదృచ్ఛికం కానేకాదు. అసలు సుదీర్ఘకాలం యుద్ధం జరగాలని, సైనికులు, ప్రజలు చనిపోవాలని, అభివృద్ధి స్తంభించిపోవాలని ఎవరూ కోరుకోరు. ప్రపంచ శాంతి ఏర్పడాలనే అందరూ కోరుకుంటారు. గతంతో పోలిస్తే ఒకటి రెండు చోట్ల తప్ప ప్రపంచంలో యుద్ధ వాతావరణం అంతగా లేదు. చైనా, అమెరికా లాంటి దేశాలు వాణిజ్య భాషకే ప్రాధాన్యతనిస్తున్నాయి. భారత దేశం కూడా వికసిత్ భారత లక్ష్యం నెరవేరాలంటే యుద్ధాన్ని సాధ్యమైనంత మేరకు నివారించాలి. యుద్ధం చేయడమంటే పులిపై స్వారీ చేయడమే. ప్రారంభించే ముందే దాని పర్యవసానాల గురించి ఆలోచించాలి. అందువల్ల యుద్ధం ఎందుకు ప్రారంభించాల్సి వచ్చింది? యుద్ధాన్ని ఎందుకు ముగించాల్సి వచ్చింది అన్న ప్రశ్నలపై మాత్రం చర్చ జరగడం అవసరం. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య, ఇజ్రాయిల్-హమాస్‌ల మధ్య యుద్ధాన్ని ఆపలేకపోయిన అంతర్జాతీయ శక్తులు భారత- పాకిస్థాన్‌ల విషయంలో మాత్రం ఎందుకు విజయవంతం కాగలిగాయి? ఒకటి రెండు ఫోన్‌కాల్స్‌తో ఇరు దేశాలు ఎందుకు శాంతించాయి? భారత పాకిస్థాన్‌ల మధ్య యుద్ధం ప్రారంభించిన వెంటనే అమెరికా, బ్రిటన్, సౌదీ అరేబియాతో సహా అనేక దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నించాయి. ఇరు దేశాలు తమ నిర్ణయాన్ని ప్రకటించకముందే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భారత పాక్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించారు. తామే ఇరు దేశాలను ఒప్పించామని, ఈ దేశాలు తమ వివేకాన్ని, విజ్ఞతను ప్రదర్శించాయని ఆయన అభినందించారు. తాను, అమెరికన్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ భారతదేశం, పాకిస్థాన్‌లోని సైనిక నాయకత్వంతో మాట్లాడామని, పరిస్థితి విషమించకుండా ఒప్పందం కుదిరేలా చేసామని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో అన్నారు. దాదాపు పది పన్నెండు దేశాలు ఇరు దేశాలను శాంతింపచేసేందుకు ప్రయత్నాలు చేసినప్పటికీ ప్రధానంగా భారత పాకిస్థాన్‌ల మధ్య తాత్కాలిక శాంతి ఏర్పర్చడంలో అమెరికా కీలక పాత్ర వహించినట్లు స్పష్టమవుతోంది. తమకు సంబంధం లేని యుద్ధంలో తాము జోక్యం చేసుకోబోమని తొలుత ప్రకటించిన అమెరికా తన వైఖరి మార్చుకుని పెద్దన్న పాత్ర పోషించింది. యుద్ధం, సంఘర్షణలు జరిగినప్పుడే తమ పక్షాన ఎవరు నిలబడతారో అన్న విషయం స్పష్టమవుతుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో వ్యక్తిగత స్నేహం కూడా ఏర్పర్చుకుని పరమ మిత్రుడుగా వ్యవహరించారు. అయితే ఆయనే యుద్ధాన్ని ఆపేయాలని హెచ్చరించే స్వరంతో చెప్పారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత కూడా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ పాకిస్థాన్‌కు 2.4 బిలియన్ డాలర్ల రుణాన్ని మంజూరు చేసింది. సౌదీ ఆరేబియా, చైనా, యూఏఈ పాక్‌కు ఈ రుణం లభించేందుకు గట్టి మద్దతునిచ్చాయి. ఈ రుణం లభించకుండా వీటో చేసే అధికారాలున్నా అమెరికా అడ్డుకోలేదు, జపాన్, జర్మనీ, యూకే కూడా మాట్లాడలేదు. పాకిస్థాన్‌కు మద్దతునిస్తే ఉగ్రవాదానికి మద్దతునిచ్చినట్లేనన్న భారత్ నిరసనలకు మద్దతు లభించలేదు. దీనితో పాక్‌కు ఐఎంఎఫ్ రుణం ఇచ్చే విషయంలో ఐఎంఎఫ్ బోర్డులో వోటింగ్ చేయకుండా భారత్ వైదొలగాల్సి వచ్చింది.

ఈ నాలుగు రోజుల యుద్ధం కొన్ని ప్రశ్నలను మిగిల్చింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ నిజంగా తన లక్ష్యాన్ని సాధించిందా? పహల్గాంలో హత్యకు గురైన అమాయక భారతీయుల మరణాలకు ప్రతీకారాలు తీర్చుకున్నారా? పాకిస్థాన్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను మనం పూర్తిగా ధ్వంసం చేశామా? భారతీయ పర్యాటకులను హత్య చేసి అదృశ్యమైన ఉగ్రవాదులను మనం వెతికి వేటాడి చంపగలిగామా? పహల్గాం ఘటన సూత్రదారి మూసా, లష్కరే వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్, జైషే మహమ్మద్ వ్యవస్థాపకుడు మసూద్ అజర్, హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన సలావుద్దీన్ ఏ రహస్య స్థావరాల్లో దాక్కున్నారు? వారిని అప్పగించేందుకు పాకిస్థాన్ సిద్ధపడిందా? భారతదేశం కొన్ని స్థావరాలను ధ్వంసం చేసిన మాట నిజమే. పాకిస్థాన్‌కు మనం తీవ్ర నష్టం చేశామని మన సైనిక దళాలు వివరాలు ఇచ్చాయి. కాని మనకు జరిగిన నష్టం గురించి తెలిసేందుకు ఆస్కారం లేదు. మన యుద్ధ విమానాలను కూల్చివేయడం గురించి పాక్ చెప్పుకోవడంపై ప్రశ్నించినప్పుడు 'యుద్ధం అన్న తర్వాత నష్టాలు జరగక తప్పదు' అని భారతీయ వైమానిక దళం ప్రకటించింది కాని వివరాలు చెప్పలేదు. పాకిస్థాన్‌కు ఎంత నష్టం జరిగినా, కొంత గాయపరిచినా, వందమందిని పైగా హతమార్చామని చెప్పుకున్నా, పాక్‌లో ఉగ్రవాద నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయడం, ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం, కశ్మీర్‌లో పూర్తిగా శాంతి నెలకొనడం అనే భారత దీర్ఘకాలిక లక్ష్యాలు ఇంకా నెరవేరాల్సి ఉన్నది. ముఖ్యంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌ను ప్రపంచ దేశాల్లో ఏకాకి చేయడం, దౌత్య, ఆర్థిక సహాయం అందకుండా చేయడం అంత సులభం కాదని తాజా పరిణామాలతో స్పష్టమైంది. నిజానికి నేరుగా యుద్ధం చేయకుండా పాకిస్థాన్ మాదిరే ఆ దేశంలో అల్లకల్లోలం సృష్టించడం, అంతర్గత భద్రతా పరిస్థితులను ఏర్పర్చడం సులభం. కాని దీనివల్ల ప్రచారం లబించదు కదా! ఇజ్రాయిల్‌లో నెతన్యాహుకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడి అరెస్టయ్యే దశలో హమాస్‌పై దాడి చేసి తనకు తిరుగులేని పరిస్థితిని కల్పించుకున్నారు. భారతదేశంలో నరేంద్రమోదీ కూడా తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు పహల్గాం ఘటన దోహదం చేసింది. పాకిస్థాన్ గురించి, ఉగ్రవాద శక్తుల గురించి ఆయన మాట్లాడిన ఒక్కొక్క మాటకూ దేశ ప్రజలు ఉప్పొంగిపోయారు. నాలుగు రోజుల పాటు మన యుద్ధ విమానాలు పాక్ గగనతలంలో స్వైర విహారం చేసినట్లు వచ్చిన వార్తలు విన్నప్పుడు, మన టీవీ యాంకర్లు టెలివిజన్ తెరలపై యుద్ధాన్ని ఉచ్ఛైస్వరాలతో త్రీడీలో ఆవిష్కరించినప్పుడు ప్రజలు ఉత్కంఠలో మునిగిపోయారు. ఇప్పుడు ఆకస్మికంగా యుద్ధం ఆగిన తర్వాత మోదీ ప్రజల్లో ఆ వేడిని కొనసాగించేందుకు విశ్వయత్నాలు చేస్తున్నారు. దేశ ప్రజలను, సైన్యాన్ని ఉద్దేశించి ఆయన వీరోచితంగా ప్రసంగాలు చేయడం, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనదంటూ దేశ వ్యాప్తంగా బీజేపీ తిరంగా యాత్ర నిర్వహించడం ఇందుకు నిదర్శనం. ప్రశ్నలకు తావివ్వకుండా ప్రచారం చేయడం ఒకరకంగా మంచిదే. కాని ప్రచారం సద్దుమణిగిన తర్వాత మళ్లీ ప్రశ్నలకు ఆస్కారం కలగక తప్పదు. అందువల్ల 'ధీరుల్

# 52వ సీజేఐగా జస్టిస్ బీఆర్ గవాయ్

మొదటిపేజీ తరువాయి

తాజా ప్రమాణ స్వీకారంతో భారతదేశంలో ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన తొలి బౌద్ధుడిగా చరిత్ర సృష్టించారు. ఈ ఏడాది నవంబర్ 23న గవాయ్ పదవి విరమణ చేయనున్నారు. 1960 నవంబరు 24న మహారాష్ట్రలోని అమరావతిలో జన్మించారు బీఆర్ గవాయ్. ఆయన తండ్రి రామకృష్ణ గవాయ్ రాజ్యసభ మాజీ సభ్యుడు. మహారాష్ట్రలో ప్రముఖ నేత.బీఆర్ గవాయ్ నాగ్‌పూర్ యూనివర్శిటీలో లా డిగ్రీ పొందారు. 25 ఏళ్ల వయసులో 1985 మార్చి 16న న్యాయవాదిగా కెరీర్ మొదలుపెట్టారు. వృత్తిలో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగిన ఆయన 2003 నవంబరులో బాంబే హైకోర్టులో అడిషనల్ జడ్జిగా నియమితులయ్యారు. 2005 నవంబర్ నెలలో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. ముంబై, నాగ్‌పూర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో బీఆర్ గవాయ్ న్యాయమూర్తిగా సేవలందించారు. ఈ క్రమంలో 2019 మే 24న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. దాదాపు గత ఆరేళ్ల కాలంలో ఆయన కొన్ని వందల ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని ఎన్నో రాజ్యాంగ, సివిల్, క్రిమినల్ చట్టాలు, ఆర్బిట్రేషన్, వాణిజ్య వివాదాలు విద్య, పర్యావరణం లాంటి పలు కేసుల విచారణ చేపట్టారు. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి ఫిరాయించిన పిటిషన్లను గవాయ్ బెంచ్ విచారిస్తున్న విషయం తెలిసిందే. 51వ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవి విరమణ చేయడం, తన తరువాత బీఆర్ గవాయ్ పేరును సిఫార్సు చేశారు. 52వ సీజేఐగా ఇటీవల నియమితులైన జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం నాడు రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. సుప్రీంకోర్టులో జస్టిస్ భూషణ్ గవాయ్ కీలక తీర్పులు ఇచ్చారు. 2023లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయాన్ని సమర్థించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలో గవాయ్ సభ్యులు. నోట్ల రద్దు కేసు గురించి జస్టిస్ గవాయ్ తీర్పు చెబుతూ.. 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ చట్టంలోని సెక్షన్ 26(2) కింద ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని రకాల నోట్లను నిషేధించవచ్చు. ఈ విభాగంలో ఉపయోగించిన 'ఏదైనా' అనే పదాన్ని పరిమితంగా కాకుండా విస్తృత కోణంలో అర్థం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) రిజర్వేషన్ ఫ్రేమ్‌వర్క్‌లో ఉప-వర్గీకరణ రాజ్యాంగబద్ధంగా అనుమతించొచ్చని 2024లో సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. జస్టిస్ భూషణ్ గవాయ్ ఈ ధర్మాసనంలో భాగం. ఈ కేసులో భాగంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలో క్రీమిలేయర్ నిబంధనను ప్రవేశపెట్టాలని తీర్పు చెప్పిన వారిలో జస్టిస్ గవాయ్ ఒకరు. ఈ కేసు తీర్పులో భాగంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ 'రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూసేలా ఈ దశ సహాయపడుతుంది. అయితే, ఇతర వెనుకబడిన తరగతుల(ఓబీసీలు) మాదిరిగానే షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ) కోసం కూడా క్రీమిలేయర్‌ను అమలు చేయడానికి ప్రభుత్వం నిర్దిష్ట ప్రమాణాలను రూపొందించాలి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రమాణాలు భిన్నంగా ఉండవచ్చు' అని అన్నారు. జమ్మూ కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినప్పుడు, ఆ నిర్ణయాన్ని కొందరు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. అయితే, కేంద్ర ప్రభుత్వ చర్యను సమర్థిస్తూ సుప్రీంకోర్టు డిసెంబర్ 2023లో తీర్పును వెలువరించింది. ఈ తీర్పు ఇచ్చిన రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ భూషణ్ గవాయ్ కూడా ఒకరు.'ఎలక్టోరల్ బాండ్ స్కీం' రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించిన సుప్రీంకోర్టు ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలోనూ గవాయ్ సభ్యులు. దాతల వివరాలు చెప్పకపోవడమనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(జీ) కింద పౌరుల సమాచార హక్కును ఉల్లంఘిస్తోందని ఈ ధర్మాసనం అభిప్రాయపడింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో నిందితుల ఇళ్ల కూల్చివేతను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనానికి జస్టిస్ గవాయ్ నాయకత్వం వహించారు. కూల్చివేతలను ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది, తగిన ప్రక్రియను పాటించకుండా ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధమని పేర్కొంది. నిందితుల ఇళ్లపై ఇటువంటి చర్యలు తీసుకునే ముందు అనుసరించాల్సిన విధానపరమైన చర్యలను కోర్టు నిర్దేశించింది. ఈ మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా వర్తింపజేయడం జరిగింది. ఈ నియమాలను అమలు చేయడానికి తగిన సర్క్యులర్‌లను జారీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. రాహుల్ గాంధీపై దాఖలైన పరువు నష్టం కేసులో సూరత్ సెషన్స్ కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. అయితే, గరిష్ఠ శిక్ష విధించడానికి దిగువ కోర్టు నిర్దిష్ట కారణాలను అందించలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు శిక్షను నిలిపివేసింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఈ కేసును విచారించింది. అయితే, విచారణ సమయంలో జస్టిస్ గవాయ్ తన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న దీర్ఘకాల అనుబంధాన్ని పేర్కొంటూ స్వచ్ఛందంగా కేసు నుంచి తప్పుకునేందుకు ముందుకొచ్చారు. చివరికి, కేసును గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించింది. జస్టిస్ భూషణ్ గవాయ్ నేతృత్వంలోని ప్రత్యేక ధర్మాసనం 2023లో సామాజిక కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ మంజూరు చేసింది. 2002లో గుజరాత్ అల్లర్లకు కుట్ర పన్నారనే ఆరోపణలు తీస్తాపై ఉన్నాయి. 'లిక్కర్ స్కాం' కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు 2024లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయమూర్తులు భూషణ్ గవాయ్, కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ముందు సిసోడియా బెయిల్ విచారణ జరిగింది. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో, 17 నెలలు కస్టడీలో గడిపిన సిసోడియా జైలు నుంచి విడుదలయ్యారు. భారత ప్రధాన న్యాయమూర్తికి సంబంధించి సోషల్ మీడియా

## నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్!

మొదటిపేజీ తరువాయి

దీంతో ఆ పోర్టులో భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పరదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్ II' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఇది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. తనిఖీలు చేపట్టగా సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీయులుగా గుర్తించారు.

ఉద్రిక్తతలు తగ్గాలంటే భారత్-పాకిస్థాన్ కలిసి డిన్నర్ చేయాలి.. ట్రంప్ నోట మళ్లీ అదే పాట

ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీనిగురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కి.మీ. దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యే వరకూ 25 మంది సిబ్బంది నౌకను వీడకుండా భద్రతా ఏర్పాట్లుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

## మన భార్గవాస్త్రం సిద్ధం.. శత్రు డ్రోన్ల దండుకు గండం..!

మొదటిపేజీ తరువాయి




సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో తేలికగా అందుబాటులో ఉంటున్న డ్రోన్లు.. దేశ భద్రతకు సవాళ్లుగా మారుతున్నాయి. మొన్నటికి మొన్న భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో పాక్ మన దేశంపైకి భారీ ఎత్తున డ్రోన్లతో దాడులు చేయగా.. మన దళాలు సమర్థంగా వాటిని అడ్డుకున్నాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి ముప్పులు ఎదురైతే డ్రోన్ల సమూహాన్ని నిర్వీర్యం చేసేలా ఓ సరికొత్త వ్యవస్థ సిద్ధమైంది. స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ ఖర్చులోనే కౌంటర్ డ్రోన్ వ్యవస్థ ను 'భార్గవాస్త్ర 'ను అభివృద్ధి చేసింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ. తాజాగా ఈ అస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించారు.

ఒడిశాలోని గోపాల్‌పుర్‌లో గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో 'భార్గవాస్త్ర' మైక్రో రాకెట్ వ్యవస్థను పరీక్షించగా.. అన్ని లక్ష్యాలను విజయవంతగా ఛేదించినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దీనికి మొత్తం మూడు ట్రయల్స్ నిర్వహించారు. రెండు ట్రయల్స్‌లో ఒక్కో రాకెట్ చొప్పున పెట్టి పరీక్షించారు. మూడో దశలో రెండు రాకెట్లను ఒకేసారి 2 సెకన్ల వ్యవధిలో పేల్చి లక్ష్యాన్ని ఛేదించారు.

### డ్రోన్లే కాదు.. మిలిటరీ సిబ్బందినీ పంపించి: భారత్‌పై విషం కక్కిన తుర్కియే!

ఈ 'భార్గవాస్త్ర'ను పూర్తి స్వదేశీ సామర్థ్యంతో అభివృద్ధి చేశారు. 2.5 కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న శత్రు డ్రోన్లను గుర్తించి ఇది మైక్రో రాకెట్ల సాయంతో నిర్వీర్యం చేయగలదు. ఇందులోని రాడార్ వ్యవస్థ.. గగనతలంలో 6 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ముప్పులను కూడా పసిగట్టగలదు. తొలి లేయర్‌లో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లను పెట్టి.. 20 మీటర్ల పరిధిలో ఉన్న డ్రోన్ల దండును నాశనం చేసేలా దీన్ని రూపొందించారు. ఇక, రెండో లేయర్‌లో గైడెడ్ మైక్రో మిసైల్‌ను ఉంచుతారు. ఇవి లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో గుర్తించి నిర్వీర్యం చేస్తాయి. సముద్రానికి 5000 మీటర్ల ఎత్తులో ఉండే భూభాగాల్లో, కొండల ప్రాంతాల్లోనూ వీటిని సమర్థంగా ఉపయోగించుకోవచ్చని కంపెనీ చెబుతోంది.

## వరంగల్‌లో అందాల అతివల సందడి

మొదటిపేజీ తరువాయి

మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## త్వరలోనే 'గ్రూప్స్' ఉద్యోగ నియామకాలు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

"ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టుకుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది" అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్పుల విరమణలో మూడో దేశం మధ్యవర్తిత్వం అనవసరం: ఎంఏ బేబీ

మొదటిపేజీ తరువాయి

### ఆపరేషన్ కగార్ ఆపడం శుభపరిణామం: బీవీ రాఘవులు

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయడం శుభపరిణామమని సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని కోరారు.

### ఎన్నికల ముందు రేవంత్‌కు తెలియదా?: జాన్ వెస్లీ

ఎన్నికల ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి సీఎం రేవంత్ రెడ్డికి తెలియదా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇష్టం వచ్చినట్లు వాగ్దానాలు చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రేవంత్ రెడ్డి మాట మార్చుతున్నారన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు.

# జమిలి ఎన్నికలతో దేశానికి మేలు

● బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి




జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 14
దేశ వ్యాప్తంగా 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' (జమిలి ఎన్నికలు) పద్ధతిని అమలు చేయడం ద్వారా సమూల మార్పులు సాధ్యమవుతాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని కెమిస్ట్స్ భవన్‌లో బీజేపీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, కో కన్వీనర్లు మాడ వెంకట్ రెడ్డి, వాసాల రమేష్‌ల ఆధ్వర్యంలో మేధావులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దేశంలోని లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అధిక పోలింగ్, ప్రభుత్వాలపై సమర్థవంతమైన ప్రజాస్వామిక పర్యవేక్షణ, పాలనా స్థిరత లాంటి ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు సార్లు జరిగే ఎన్నికల వలన పాలనపై ప్రభావం పడుతుందని, జమిలి ఎన్నికలతో ఇది తొలగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ తరచుగా అమలవడం వల్ల ప్రభుత్వ పథకాల అమలులో ఆటంకాలు తలెత్తుతున్నాయని, జమిలి ఎన్నికల ద్వారా ఇది తగ్గుతుందని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1967 వరకూ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరిగాయని, కానీ తరువాత ఈ విధానం మారిపోయిందని గుర్తు చేశారు. 1983లో ఎన్నికల కమిషన్, 1999లో లా కమిషన్ జమిలి ఎన్నికలపై ప్రతిపాదనలు చేసినా అవి అమలులోకి రాలేదని అన్నారు. 2016లో ప్రధాని మోడీ ఈ అంశాన్ని మళ్లీ ప్రస్తావించారని, అనంతరం నీతి ఆయోగ్, లా కమిషన్, కేంద్ర ప్రభుత్వం అధ్యయనాలు జరిపాయని వివరించారు. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని, ఇందులో అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్ట పరమైన మార్పులపై స్పష్టత ఇచ్చినట్టు తెలిపారు. ఈ విధానం అమలవితే 100 రోజుల్లోగా నగర, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలన్న యోచన కూడా ఉందని చెప్పారు. అయితే, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని, అందువల్ల అన్ని పార్టీలను ఏకాభిప్రాయానికి తీసుకురావాలన్న ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకే సమావేశాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, బంగారు రాజేంద్ర ప్రసాద్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయినపల్లి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు. ప్రారంభంలో పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన సైనికులకు, ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు ఘన నివాళులు అర్పించారు.

## మల్కాజిగిరి డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రావణ్



మల్కాజిగిరి, జనసముద్రం న్యూస్ మే 14.....
మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ బుధవారం, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని, ఓల్డ్ నేరెడీమేట్ లోని ఆంధ్ర బ్యాంకు వద్ద గల సెయింట్ థామస్ స్కూల్, షిర్డీ సాయి కాలనీ, యాదవ్ బస్తీ, ఓల్డ్ నేరెడీమేట్ బొడ్రాయి లలో దాదాపు 20 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజ్, సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ తో పాటు పలు కాలనీలను పర్యటించిన శ్రవణ్, శానిటైజషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను కోరడం జరిగింది. అనంతరం వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి గీతానగర్, కుమ్మరి బస్తీ, విష్ణుపురి ఎక్సటెన్షన్ లలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్ తో అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. కార్పొరేటర్ శ్రావణ్ మాట్లాడుతూ విష్ణుపురి ఎక్సటెన్షన్ లో నూతనంగా వేసిన పైప్ లైన్ లో నాణ్యత లోపించిందని దీనిపై విచారణ జరిపించాలని, తగిన చెర్యలు చెప్పట్టాలని అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో ఏ.ఈ నవీన్,ఏ.ఎం.ఓ.హెచ్ మంజుల ఏ. ఈ తేజస్విని, రమేష్,ప్రణయ్, మురళీగౌడ్, మాధవ్,అజయ్ జోషి, అచ్యుత్ కుమార్, సంతోష్, బాబు,సునీల్ యాదవ్,బక్క నాగరాజ్, జై కృష్ణ, రవి, దేవదాస్, అంజన్న, రాంచేండర్, లక్ష్మన్, సాయి, శ్రీకాంత్,బాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల కుంట చెరువు పూడిక తీయాలి : సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి.



జన సముద్రం న్యూస్, మణుగూరు, మే 14.
మణుగూరు మండలం, పగిడేరు గ్రామ పంచాయతీ లో గల వేల్పుల కుంట చెరువు పూడిక తీసి సాగునీరు అందించాలని ఆయా కట్టు రైతులు తరపున సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి ఆధ్వర్యంలో పి.కె.ఓ.సి.2 ప్రాజెక్ట్ అధికారి తాల్ల పల్లి లక్ష్మీపతి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వేల్పులకుంట చెరువు ద్వారా సుమారు 50 ఎకరాల భూమికి ఆయకట్టు ఉందన్నారు. చెరువులో పూడిక పేరుక పోవడంతో నీరు బయటకు రావడం లేదన్నారు. వర్షం కాలంలో వరి సాగు చేశామని నీరు అందక పోవడంతో పొలాలు ఎండిపోయాయని చెప్పారు. పనులు చేపట్టకపోతే వచ్చే సంవత్సరం పంట నష్టపోతామని, వేల్పుల కుంట చెరువు పూడిక తీసి గొర్రె పెంట వాగు ద్వారా వచ్చే వర్షాకాలంలో నీటిని చెరువుల్లోకి మళ్లించి నీరందేలా చర్యలు చేపట్టాలని కోరారు. దీంతో ఆయకట్టు అభివృద్ధి చెంది రైతులకు జీవనోపాధి లభిస్తుందని రైతులు విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తికి స్పందించిన ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి రైతుల విజ్ఞప్తిని సింగరేణి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ గ్రామస్తులు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

## కోతుల భీభత్సం.. హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు గండం..





● అధికారుల నిద్రపోతే ఎలా..

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 14
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో కోతులు సృష్టిస్తున్న ఉద్ధృతి తారాస్థాయికి చేరింది. రోజురోజుకీ వీటి ఆస్తి నష్టం, పిల్లలకు గాయాలు, వృద్ధులకు భయం పెరుగుతూనే ఉంది. అయితే ఈ సమస్యను పరిష్కరించాల్సిన పురపాలక అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం స్పందించకపోవడం నగరవాసుల మనసును బాధిస్తున్నది. ఇటీవల ఎన్నికల సమయంలో కోతుల సమస్యను అటవీప్రాంతానికి తరలిస్తామని మాటిచ్చిన నాయకులు, ఇప్పుడు దాని మాటే మరిచారు. మునిసిపల్ ఛైర్మన్, సభ్యులు లేనప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం గతంలో కూడా ఉన్నదని ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజల వద్ద బకాయిల వసూలు విషయంలో మాత్రం అధికారుల తత్పరత అభినందనీయమే, కానీ ప్రజల భద్రత విషయంలో ఇదే తపన ఎందుకు కనబడడం లేదు.... మునిసిపల్ కమిషనర్ ఈ సమస్యను పట్టించుకుంటారా... లేక మునిసిపాలిటీలో కోతుల పేరుతో అప్పులు చేసి వెళ్లిపోయిన పాత కమిషనర్ గురించిన పురాణమే మళ్లీ వినిపిస్తుందా... ఎంత వాస్తవం చెప్పినా, ప్రధాన కూడళ్లలో కనీస నిరసన తెలియజేయకుండా ప్రజలు సైలెంట్‌గా బాధలు మోస్తూ ఉండటం గమనార్హం. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, అధికారుల యథేచ్ఛ, నాయకుల అపరిశీలన ప్రజాస్వామ్యానికి తాకిడి చేస్తున్నాయి.

## పదవ తరగతి ఫలితాలలో జీనియస్ విద్యార్థుల ప్రథమ స్థానం






● విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.14)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-
సీబీఎస్ఈ బోర్డు మంగళవారం రోజున ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జీనియస్ హై స్కూల్ ( సిబిఎస్ఈ )కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా బుధవారం రోజున పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి,చైర్మన్ పడాల శ్రీనివాస్,డైరెక్టర్ తోట శ్రీధర్ పాల్గొని జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి,మెమొంట్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచి రాష్ట్రస్థాయిలో కూడా రాణిస్తున్నామని అన్నారు. 69 మంది విద్యార్థులు పరీక్ష రాయగా కాగా 12 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు,57మంది విద్యార్థులు 300 పైగా మార్కులు సాధించారని,నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు. నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్,డైరెక్టర్స్ తోట శ్రీధర్,ప్రిన్సిపల్ బి స్వర్ణలత,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ షి- టీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు




జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మే 14 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట్ మండల కేంద్రంలో మెదక్ SP ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు మెదక్ షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు మహిళా సంఘాల నాయకులు గృహిణిలు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షి టీం వారు మాట్లాడుతూ మహిళలకు రాంగ్ కాల్స్ చేసి ఇబ్బంది గురిచేసిన, చిన్న పిల్లల పట్ల తప్పుగా ప్రవర్తించిన, రోడ్లపై మహిళలను ఏడిపించిన, ప్రేమ పేరుతో వేధించిన, షీ టీం మెదక్ నెంబర్ 6303923823 కు సంప్రదించవలసిందిగా తెలియజేశారు. షి టిం సిబ్బంది నిత్యం మఫ్టీలో మీ మధ్యలోనే ఉంటాము అని వారికి ధైర్యాన్ని కల్పించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తిరుమల్ నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా (మే.14)జనసముద్రం న్యూస్
బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి ( గూగుల్ తండా ) గ్రామానికి చెందిన ధరావత్ సూర నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రోజున మృతి చెందడం జరిగింది. సూర నాయక్ మృతి చెందడంతో గ్రామస్తులు పలువురు కన్నీరు మున్నీరు అయ్యారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించిన దేవసోత్ తిరుమల్ నాయక్. వారి కుటుంబానికి రూ.5,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవసోత్ ధర్మానాయక్,మూడవత్ వెంకట నాయక్,ధరావత్ దేవుల నిమ్మ,దేవసూత్ రామ,ధనావత్ భాస్కర్, వెంకటేష్, నరసింహ, పకీర,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ కార్యకర్తలపై కేసు కొట్టివేత.




బూర్గంపహాడ్, జనసముద్రం న్యూస్, మే 14.
విద్యుత్తు చార్జీలు ప్రజల పైన భారాలు మాపొద్దని పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని 2017లో సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేసామని ఆనాడు సిపిఎం పార్టీ నాయకులు పై కార్యకర్తలపై పోలీసులు కేసులు పెట్టటం వల్ల ఈరోజు భద్రాచలం కోర్టు కేసు కొట్టేయడం జరిగిందని, ఎన్ని కేసులు పెట్టిన ఎంత ఇబ్బంది పెట్టిన ప్రజల తరఫున నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందని ప్రజల తరఫున ఉంటుందని, ప్రజలకి అండగా ఉంటామని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కేసులో ఉన్న సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, అబిదా, కనకం వెంకటేశ్వర్లు, హుస్సేన్, బత్తుల గోపాలరావు, మల్లి కృష్ణ పాల్గొన్నారు.

## తిక్క సందీప్ కుటుంబసభ్యులను పరామర్శించి మూడు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి






మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.14) జనసముద్రం న్యూస్
ఘట్కేసర్ మున్సిపాలిటీలో గత ఐదు రోజుల క్రితం ఘట్కేసర్ ముద్దుబిడ్డ వీర జవాన్ ములుగు జిల్లా కర్రెగుట్టలో చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతంలో నక్సలైట్లు పెట్టిన మందు పాత్ర పేలి మరణించిన సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్ కుటుంబాన్ని పరామర్శించడానికి ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ మరియు ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి తో కలిసి బుధవారం రోజున వారి ఇంటికి వెళ్లి వారియోగ క్షేమాలు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పి తన వంతు సహాయంగా సొంతంగా రూ.3,00,000/- మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తిక్క సందీప్ తల్లి మరియు సతీమణికి మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అందజేయడం జరిగింది. మల్లారెడ్డి మాట్లాడుతూ తిక్క సందీప్ మరణించడం చాలా బాధగా ఉందని,ఉద్యోగరీత్యా తన బాధ్యత నిర్వర్తించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుడు తిక్క సందీప్ అని,అతని లేని లోటు ఆ కుటుంబనికి ఎవరు పూడ్చలేనిది అని ఆయన కుటుంబానికి ఎల్లవేళలా నా సహకారం. ఉంటుందని,వారికి ఏ ఆపద వచ్చిన సహాయం చేయడానికి ముందు ఉంటానని,బిఆర్ఎస్ పార్టీ కూడా అతని కుటుంబానికి అండగా ఉంటుందని,భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి ఎక్స్గ్రేషియను త్వరలో వచ్చేటట్టు చూసే బాధ్యత తీసుకుంటానని,ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ సహకార బ్యాంకు డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి,మాజీ ఎంపిటిసి మేకల నర్సింగ్ రావు,మాజీ కౌన్సిలర్లు చందుపట్ల వెంకట రెడ్డి,బండారి అంజనేయులు గౌడ్,షేక్ జహంగీర్,కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి,బేతాళ నర్సింగరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల సత్యనారాయణ,అబ్దుల్ అజీజ్,అన్ను భయ్,పల్లె విజయ్ గౌడ్,రాధాకృష్ణ రెడ్డి,బిజిలి సదానందం,ఎం ఏ ఖలీల్,రోడ్డ యాదగిరి,సద్దాం,ఎండి నజీర్,అబ్బగోని నాగరాజు గౌడ్,భోగ అర్జున్,డాక్టర్ ములుగురం జంగయ్య,బబ్బురి శ్రీనివాస్ గౌడ్,మందాడి శ్రీనివాస్ రెడ్డి,పోచయ్య ముదిరాజ్,శ్రీరాములు గౌడ్,లక్ష్మయ్య,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఎండి సిరాజ్,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆత్మీయులు, ఆప్తుల మధ్య ఘనంగా లయన్ బుడ్డ భాగ్యరాజ్ జన్మదిన వేడుకలు

- చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నేతలు
- భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దీవెనలు అందించిన ప్రముఖులు
- తూప్రాన్ మున్సిపల్ 8వ వార్డు లో నిరుపేదలకు 12 రకాల నిత్యావసర సరుకుల పంపిణీ



**మెదక్ జిల్లా ప్రతినిధి, మే 14 ( జనసముద్రం న్యూస్):-**
మెదక్, చేగుంట, తూప్రాన్, 8వ వార్డు, గీతారెడ్డి కాలనీ, చందాయిపేట తాజా మాజీ సర్పంచ్, ఆత్మీయులు, ఆప్తుల ఆశీర్వాదాల మధ్య లయన్ బుడ్డ భాగ్యరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం నుంచే రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి ప్రముఖులు చరవాణి ద్వార భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. తూప్రాన్ మున్సిపల్, పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ 8వ వార్డులోని నిరుపేదలకు 12 రకాల నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. భాగ్యరాజుకు దీనితో అటు ప్రముఖుల దీవెనలు, నిరుపేదల ఆశీర్వాదాలు లభించాయి. ఈ సందర్భంగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భాగ్యరాజు కు హృదయ పూర్వక అభినందనలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వాదిస్తున్నాను అని అన్నారు. భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోన్ లో మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ నీ కోరికలన్నీ నెరవేరాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవేందర్ మాట్లాడుతూ ఎన్నటికీ తరగని ఆయురారోగ్యంతో జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ 41 ఏళ్లు పూర్తి చేసుకొని 42 వ వసంతంలోకి అడుగుతున్న భాగ్యరాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ 42వ నూతన వసంతంలోకి అడుగిడుతున్న శుభసందర్భంలో భాగ్యరాజు నూతన భావాలకు, సరికొత్త ఆలోచనలకు బాటలు వేయాలని ఆశీర్వాదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఒక నూతనత్వాన్ని అపాధించుకుంటూ ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆరోగ్యంగా అష్టఐస్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ ముందుగా కేక్ కట్ చేయించి, తలపాగా ధరించిపిచ్చి పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ బర్త్ డే భాయ్ భాగ్యరాజు కింది స్థాయి నుంచి అంచలంచెలుగా ఎదుగుతూ సర్పంచ్ గా, ఎంపీటీసీ గా సేవలందించిన మహనీయుడని వారి సేవలను శ్లాఘించారు. నేడు మరో అడుగు ముందుకు వేసి తూప్రాన్ మున్సిపల్ పోతరాజుపల్లి, గీతారెడ్డి కాలనీ లో 8వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఆశిస్తూ అస్త్వాధించారు. భాగ్యరాజు వేసే ప్రతి అడుగు, గడిపే ప్రతి ఘడియ, పలికే ప్రతి పలుకు, చేసే ప్రతి చర్య ఉన్నత ఆలోచనలతో ముందుకు సాగిపోవాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, వడియారం సర్పంచ్ నర్సింలు, కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, అర్.ఎం.పి, పీఎంపీ డాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, హజార్, సమీర్, గరిగె నర్సింగ్ రావు, కుమ్మరి రమేష్, రాము, ఆకుల కుమార్, బల్ రాంరెడ్డి, మంజు బేరి నాగరాజ్. శేకులు యాదవ్, ఇస్లాంపూర్ వెంకటేష్, అచ్యుత్ రెడ్డి, హరిహర ప్రింటింగ్ ప్రెస్ యాజమాని, జర్నలిస్ట్ మచ్చ యాదగిరి, దొంతి యాదగిరి, డి.సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, లంబ వెంకటేష్, తాటి విశ్వం, కిష్టాపూర్ రవి, అరిగే శ్రీనివాస్, రమేష్ యాదవ్, మోటార్ మెకానిక్ లయన్ రావు, బోయినీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు భూ పరిపాలన అధికారికి వినతి పత్రం....



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని ఈరోజు జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి గారికి ఎన్ ఎస్ యు ఐ నాయకులు సురుపంగ చందు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురుపంగ చందు మాట్లాడుతూ సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్లాగ్ పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఆందోళనలకు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కళాశాలలో చేర్చుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు ఉండవని కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలని చెప్పి నేడు అదనపు ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, హాల్ టికెట్లు ఎందుకు ఇవ్వరు అని విద్యార్థులు యాజమాన్యాలను అడిగితే వారిపై అహంకారపు దూషణలకు పాల్పడుతున్నారని, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివలన పేద విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు దూరం అవుతున్నారని, వీటిపై అధికారులు దృష్టి సారించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఎన్ ఎస్ యు ఐ పక్షాన కోరడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన లో మిస్ వరల్డ్-2025 వరంగల్ పర్యటనకు వి కన్వెన్షన్ హాల్లో సమావేశం




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటన లో భాగంగా మిస్ వరల్డ్-2025 బుధవారం వరంగల్ పర్యటనకు వెళ్తూ మార్గ మధ్యలో భువనగిరి బై పాస్ లో వివేర హోటల్ వి కన్వెన్షన్ లో అందాల భామలు మధ్యాహ్నం చేరుకున్నారు. వారికి తెలంగాణ రాష్ట్ర హోటల్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్దివెంకట్ రెడ్డి, వివేర హోటల్ రాఘవేంద్ర రెడ్డి,పోలీసు ఉన్నతాధికారులు ,రెవెన్యూ అధికారులు స్వాగతం పలికారు.వరంగల్ జిల్లాలోని రామప్ప దేవాలయ సందర్శనకు వెళ్తూ మార్గ మధ్య లో వివేర హోటల్ ప్రత్యేక బోజనాలు ఏర్పాటు చేశారు. మొదటి బ్యాచ్ లో 29 మంది అందాల భామలు హాజరయ్యారు.

# విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటు

- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు
- ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నేత విక్రమ్ రావుకు అక్షర నివాళి




**జన సముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 14 కరీంనగర్:**
ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ అధ్యక్షులు కె.విక్రమ్ రావు మృతి జర్నలిస్టు ఉద్యమానికి తీరనిలోటని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఫెడరేషన్ కార్యాలయంలో టిడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విక్రమ్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు మాట్లాడుతూ.. తెలుగు వారైన విక్రమ్ రావు జర్నలిజంలో దాదాపు నలభై ఏళ్లుగా అనేక హోదాల్లో పని చేసి జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతున్నారని అన్నారు. ఆయన ఎప్పటికప్పుడు జాతీయ స్థాయిలో వర్కింగ్ జర్నలిస్టుల గొంతుకను బలంగా వినిపించారన్నారు. సామాజిక అంశాలకు సంబంధించిన అనేక సమస్యలను ఆయన బహిర్గతం చేశారన్నారు. ఇంగ్లీష్, హిందీ అన్ని భాషలపై అపారమైన పట్టు కలిగిన కె. విక్రమ్ రావు దేశంలోని ప్రధాన మీడియా సంస్థల్లో పనిచేశారన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ నాయకుడుగా, అధ్యక్షుడుగా నలభై ఏళ్లు దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఉద్యమాన్ని విస్తరించి జర్నలిస్టులను జాగృతం చేశారన్నారు. జర్నలిస్టు సమస్యలపై దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న విక్రమరావు మరణం జర్నలిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆయనకు పలవురు జర్నలిస్టు నేతలు అక్షర నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జర్నలిస్ట్ నాయకులు శంకర్ రెడ్డి, గుండి కిరణ్, సురేష్, సుదర్శన్ రెడ్డి, సాయిల్ల దీక్షిత్, అక్కి అనిల్ కుమార్, నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీలు ప్రారంభించడం కాదు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

- సన్న వడ్లు కొనండి
- అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జన సముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా మే 14**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలను ప్రారంభించడం మానుకొని రైతుల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎద్దేవా చేశారు. బుధవారం ఇల్లంతకుంట మండలం కనపర్తి గ్రామంలో అకాల వర్షం వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల సందర్భంగా చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పూర్తిస్థాయిలో కోతలు జరిగినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. రైతుల కొనుగోలు చేసిన ధాన్యానికి బోనస్ ఇస్తామని ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెప్పారని అన్నారు. రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వడం పక్కన పెడితే కనీసం కొనుగోలు చేసే దుస్థితి కూడా లేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి నష్టం వచ్చిన పరవాలేదని కెసిఆర్ ప్రతి గింజను కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రపంచ అందాల పోటీలలో ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. అకాల వర్షాలతో ధాన్యం మొత్తం తడిసి రైతన్నలు ఏడుస్తున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో అకాల వర్షాలతో తెలిసిన ధాన్యాన్ని రైతులు రోడ్లపైనే ఆరబోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొట్టోల శ్యామ్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.14) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం రావిపహాడ్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు జిల్లా వాలీబాల్ ప్లేయర్ అనిల్ నాయక్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జిట్టా జశ్వంత్ రెడ్డి,శ్రీకాంత్ నాయక్,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం






- పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం
- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.14) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండలం పడమటిసోమరం గ్రామంలో మాజీ సర్పంచ్ తంతర్పల్లి రాందాసు గౌడ్ జ్ఞాపకార్థం దాసన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ప్రదీప్ కుమార్ గౌడ్ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి,పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన పడమటి సోమారం గ్రామ విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మరియు మాజీ జెడ్పీటీసీ సంధిగారి బసవయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆల్వ రామకృష్ణారెడ్డి,బొమ్మగోని బసవయ్య గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు బద్దం వాసుదేవ రెడ్డిబీబీనగర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ నిఖిల్ రెడ్డి,ఆల్వ వీర రెడ్డి,బొమ్మగోని బాలచందర్,ఆల్వ గోపాల్ రెడ్డి,ఆల్వ మోహన్ రెడ్డి,బద్దం ఆంజనేయులు, రాములు, బలరాం, నిఖిల్ యాదవ్, వెంకటేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన:



**జన సముద్రం న్యూస్ భీమారం మే 13:**
చెన్నూరు నియోజకవర్గం లో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించనున్నట్టు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి అన్నారు, బుధవారం రోజున భీమారం మండలంలోని బూరుగుపల్లి నుండి దాంపూర్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మిస్తున్నట్టు, ఈ రోడ్డు నిర్మించడం ద్వారా దాంపూర్, ధర్మారం, రెడ్డి పల్లి గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

# 20 సంవత్సరాల కార్యక్రమం ద్వారా పల్నాడు జిల్లాలో.చేయదగిన పనులు

**పల్నాడు బ్యూరో, జనసముద్రం న్యూస్, మే 14.**
పల్నాడు జిల్లాలో "20 సూత్రాల కార్యక్రమం" ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమం పేదరిక నిర్మూలన, ఉపాధి, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పర్యాటకం, మౌలిక సదుపాయాలు వంటి కీలక రంగాలపై దృష్టి సారిస్తుంది. పల్నాడు జిల్లా వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు, గనులు, చారిత్రక పర్యాటక సంపదతో సమృద్ధంగా ఉంది. ఈ సందర్భంలో, 20 సూత్రాల కార్యక్రమం కింద చేపట్టగల నిర్దిష్ట అభివృద్ధి పనులు అనేకం ఉన్నాయి. కానీ కానీ ఏ మేరకు అభివృద్ధి పనులను గుర్తిస్తారో.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మేరకు నిధులు సమకూరుస్తుందో వేచి చూడాల్సి ఉంది.

### 1. వ్యవసాయం & సంబంధిత అభివృద్ధి
ప్రకృతి వ్యవసాయం ప్రోత్సాహం పల్నాడు జిల్లాలో వరి, చెరకు, పత్తి, మొక్కజొన్న వంటి పంటలు ప్రధానమైనవి. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడానికి ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం ద్వారా నేల ఫలదీకరణ, రైతుల ఖర్చు తగ్గింపు సాధ్యమవుతుంది. దీనికోసం రైతులకు శిక్షణ, ఉచిత సేంద్రీయ ఎరువుల పంపిణీ చేపట్టవచ్చు.
నీటిపారుదల సౌకర్యాలువెలిగొండ ప్రాజెక్టు ద్వారా పల్నాడు జిల్లాలోని కొన్ని మండలాలకు సాగునీరు అందించవచ్చు. అదనంగా, చిన్న నీటిపారుదల కాలువలు, చెక్ డ్యామ్‌ల నిర్మాణం ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించవచ్చు. పీఎం ఫసల్ బీమా పథకం రైతులకు పంట బీమా పథకంపై అవగాహన కల్పించడానికి గ్రామీణ స్థాయిలో సదస్సులు, వర్క్‌షాప్‌లు నిర్వహించవచ్చు. ఇది వర్షాభావం, తుఫానుల వల్ల నష్టపోయే రైతులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నరసరావుపేట, వినుకొండ ప్రాంతాల్లో ఆహార శుద్ధి యూనిట్లు, గిట్టుబాటు ధరలు కల్పించే కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఏర్పాటు చేయవచ్చు.

### 2. పర్యాటక రంగ అభివృద్ధి
కొండవీడు కోట అభివృద్ధి: చారిత్రక కొండవీడు కోటను పర్యాటక కేంద్రంగా మార్చడానికి రహదారులు, వసతి సౌకర్యాలు, గైడెడ్ టూర్‌లు, సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు. స్వదేశీ దర్శన్ పథకం కింద నిధులు సమీకరించి మౌలిక సదుపాయాలు కల్పించవచ్చు. అమరావతి బౌద్ధ స్థూపం అమరావతి స్థూపాన్ని అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి మ్యూజియం, ధ్యాన కేంద్రాలు, హోటళ్ల నిర్మాణం చేపట్టవచ్చు. ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. నాగార్జున సాగర్ డ్యామ్ డ్యామ్ వద్ద బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, రిసార్ట్‌లు వంటి సౌకర్యాలను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటక ఆదాయాన్ని పెంచవచ్చు. స్థానిక ఉత్సవాలు జిల్లాలోని స్థానిక సాంస్కృతిక ఉత్సవాలు, జాతరలను ప్రమోట్ చేయడం ద్వారా పర్యాటకులను ఆకర్షించవచ్చు.




### 3. మౌలిక సదుపాయాల అభివృద్ధి
జల్ జీవన్ మిషన్ జిల్లాలోని అన్ని గ్రామాలకు సురక్షిత తాగునీటి సరఫరా కోసం పైప్‌లైన్‌లు, నీటి శుద్ధి కర్మాగారాలు నిర్మించవచ్చు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ దీనిని వేగవంతం చేయాలి. అమృత్ పథకం నరసరావుపేట, చిలకలూరిపేట వంటి పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థ, నీటి సరఫరా, రహదారుల విస్తరణ చేపట్టవచ్చు. గ్రామీణ రహదారులు పీఆర్ శాఖ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణం, పాత రహదారుల మరమ్మత్తు చేయడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుంది. విద్యుత్ సరఫరా
గ్రామీణ విద్యుదీకరణను 100% సాధించడానికి సోలార్ పవర్ ప్లాంట్లు, సబ్‌స్టేషన్‌ల నిర్మాణం చేపట్టవచ్చు.

### 4. ఉపాధి & నైపుణ్యాభివృద్ధి
-నైపుణ్య శిక్షణ కేంద్రాలు యువతకు టెక్స్‌టైల్, ఐటీ, నిర్మాణం, హాస్పిటాలిటీ వంటి రంగాల్లో నైపుణ్య శిక్షణ అందించడానికి నరసరావుపేట, వినుకొండలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయవచ్చు. స్వయం ఉపాధి మెప్మా ద్వారా మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలు, చిన్న తరహా వ్యాపార శిక్షణ అందించడం ద్వారా స్వయం ఉపాధిని ప్రోత్సహించవచ్చు. చిన్న తరహా పరిశ్రమలు జిల్లాలో గనుల ఆధారిత పరిశ్రమలు, టెక్స్‌టైల్ యూనిట్లు, హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించవచ్చు.

### 5. ఆరోగ్యం & సంక్షేమం
పబ్లిక్ హెల్త్ సౌకర్యాలు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించడం, మొబైల్ మెడికల్ యూనిట్లు, ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం ద్వారా ఆరోగ్య సేవలను మెరుగుపరచవచ్చు. పీఎం ఆవాస్ గృహ రహిత కుటుంబాలకు గృహాల కేటాయింపు వేగవంతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో సరైన గృహ సౌకర్యాలు కల్పించడం.మహిళా సంక్షేమం:బాలికల విద్య, ఆరోగ్యం, భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టవచ్చు. ఉదాహరణకు, బేటీ బచావో బేటీ పఢావో వంటి పథకాలను అమలు చేయవచ్చు.

### 6. విద్య & సాంస్కృతిక అభివృద్ధి
పాఠశాలల ఆధునీకరణ ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు, డిజిటల్ లైబ్రరీలు, ఉచిత ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యా నాణ్యతను మెరుగుపరచవచ్చు.
సాంస్కృతిక కేంద్రాలు జిల్లాలోని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించే కళా కేంద్రాలు, సాంస్కృతిక మేళాలు నిర్వహించడం ద్వారా స్థానిక కళలను ప్రోత్సహించవచ్చు.

### 7. పర్యావరణం & స్థిరమైన అభివృద్ధి
అటవీ సంరక్షణ జిల్లాలోని అటవీ ప్రాంతాలను సంరక్షించడానికి, చెట్ల నాటడం, అక్రమ కలప నరికివేత నియంత్రణ కార్యక్రమాలు చేపట్టవచ్చు. సోలార్ ఎనర్జీ గ్రామీణ ప్రాంతాల్లో సోలార్ స్ట్రీట్ లైట్లు, సోలార్ పంప్‌సెట్‌లు ఏర్పాటు చేయడం. స్థిరమైన శక్తి వినియోగాన్ని పెంచవచ్చు.

### 8. గనుల రంగ అభివృద్ధి
పల్నాడు జిల్లాలో సున్నపురాయి, గ్రానైట్ వంటి ఖనిజ సంపద పుష్కలంగా ఉంది. ఈ రంగంలో సమర్థవంతమైన నిర్వహణ, పారదర్శక లైసెన్సింగ్, మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ గనుల ఆధారిత పరిశ్రమలను ప్రోత్సహించవచ్చు.

### 9. స్మార్ట్ సిటీ/స్మార్ట్ విలేజ్
రసరావుపేట స్మార్ట్ సిటీ నరసరావుపేటను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడానికి డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ట్రాఫిక్ నిర్వహణ, వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయవచ్చు.
స్మార్ట్ విలేజెస్ గ్రామాల్లో వై-ఫై, డిజిటల్ బ్యాంకింగ్, ఈ-గవర్నెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావచ్చు.

### 10. సమన్వయం & అమలు
క్షేత్రస్థాయి పర్యవేక్షణ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో నేరుగా పర్యటించి, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, పథకాల అమలును పర్యవేక్షించాలి. జిల్లా స్థాయి సమీక్షలు
20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ బాబు నేతృత్వంలో జిల్లా కలెక్టర్, డీఆర్వో, సీపీఓ, మరియు ఇతర శాఖల అధికారులతో క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహించడం ద్వారా పురోగతిని అంచనా వేయవచ్చు. నీతి ఆయోగ్ సూచనలు విద్య, ఆరోగ్యం, లింగ సమానత్వం, సమ్మిళిత వృద్ధి వంటి నీతి ఆయోగ్ సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు రూపొందించాలి.పల్నాడు జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పర్యాటక రంగ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉపాధి సృష్టి, ఆరోగ్య, విద్య, సంక్షేమ పథకాల అమలు వంటి పనులను చేపట్టవచ్చు. కొండవీడు, అమరావతి వంటి చారిత్రక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్ల జిడిపి ని 15%కి పెంచడం, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాల సాధనలో జిల్లాను మోడల్‌గా నిలపడం సాధ్యమవుతుంది. అధికారుల సమన్వయం, చిత్తశుద్ధి, మరియు క్షేత్రస్థాయి కృషి ఈ లక్ష్యాల సాధనకు కీలకం కావాలి...

# మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి





- నాలుగు లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి ,దేశ సంపదను కాపాడుకుందాం
- కార్మిక వర్గాన్ని రక్షించుకుందాం : జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

**జనసముద్రంన్యూస్, మే 14, నర్సరావుపేట**
పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని అరండల్ పేట యూనియన్ బ్యాంక్ దగ్గర ఏ ఐ టి యుసీ ఆధ్వర్యంలో మే 20న కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగస్తులకు కరపత్రాల ద్వారా ప్రచారం చేయటం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలపైన పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి అధ్యక్ష కార్యదర్శులు ఉప్పలపాటి రంగయ్య, వైదన వెంకట్, రైతు సంఘం నాయకులు చక్రవాకం సత్యనారాయణ రాజు, ఖాదర్ వలి, రవి, రాజశేఖర్, శివ, సాగర్, విజయలక్ష్మి, జమ్ములమడుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం! సచివాలయ ఉద్యోగులకు శాఖల కేటాయింపు..

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ మరియు వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా పోలీసులకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మాతృ శిశు సంక్షేమ శాఖ లేదా హోం శాఖలో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం కల్పించబడింది. ఈ నిర్ణయం వారి భవిష్యత్తు కెరీర్ మార్గాన్ని నిర్ణయిస్తుంది.
ప్రధాన అంశాలు:

**శాఖల ఎంపిక:**
మహిళా శిశు సంక్షేమ శాఖ: ఈ శాఖను ఎంచుకున్న మహిళా పోలీసులు ICPS (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్) మరియు మిషన్ శక్తి కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారు. ఇందులో బాల్య వివాహాల నిరోధన, పిల్లల సంరక్షణ కేంద్రాల మేనేజ్మెంట్ వంటి పనులు ఉంటాయి.

**హోం శాఖ:**
ఈ శాఖను ఎంచుకున్న వారు సాధారణ పోలీస్ సిబ్బందిగా పరిగణించబడతారు. వారికి ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే అవకాశం ఉంటుంది.

**ప్రస్తుత స్థితి:**
2019లో సచివాలయ వ్యవస్థ ప్రారంభించబడినప్పటి నుండి, 13,912 మంది మహిళా పోలీసులు నియమించబడ్డారు. కానీ ఇప్పటివరకు వారి శాఖా స్పష్టత లేకపోవడంతో, పదోన్నతులు లేవు.ఈ నిర్ణయం ద్వారా వారి కెరీర్ భవిష్యత్తు, బాధ్యతలు స్పష్టమవుతాయి.

**పదోన్నతి ప్రక్రియ:**
హోం శాఖ: ఫిజికల్ టెస్ట్ ద్వారా ఎగ్జిక్యూటివ్ (నిర్వాహక) లేదా మినిస్ట్రీయల్ (మంత్రిత్వ) పదవులకు అర్హత నిర్ణయించబడుతుంది. మహిళా శిశు సంక్షేమ శాఖ: క్లస్టర్-బేస్డ్ ప్రమోషన్ సిస్టమ్ ప్రకారం, తొలుత క్లస్టర్ స్థాయిలో, తర్వాత మండలం మరియు డివిజన్ స్థాయిలో పదోన్నతులు ఇవ్వబడతాయి.

**ఎంపికలపై ప్రతిస్పందన:**
ఎక్కువ మంది మహిళా పోలీసులు మహిళా శిశు సంక్షేమ శాఖను "సురక్షితమైన ఎంపిక"గా భావిస్తున్నారు. ఇది సామాజిక సేవలతో మరియు తక్కువ ఫిజికల్ డిమాండ్ ఉన్న పనితో ముడిపడి ఉంది.హోం శాఖ ఎంచుకునేవారు పోలీస్ ఫోర్స్లో ఎక్కువ ప్రతిష్ట మరియు ఫిజికల్ ఛాలెంజ్లను ఎదుర్కొంటారు.

**తర్వాతి చర్యలు:**
సచివాలయ శాఖ ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి విధి విధానాలను త్వరలో అంతిమంగా చేస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మహిళా పోలీసులు తమ శాఖా ప్రాధాన్యతలను తెలియజేస్తారు.

**ముగింపు:**
ఈ నిర్ణయం మహిళా పోలీసుల కెరీర్ మార్గాన్ని సుస్పష్టం చేస్తుంది. ఇది వారి ఉద్యోగ సురక్షితత్వాన్ని మరియు ప్రగతికి దారి తీస్తుంది. ఇకపై వారి బాధ్యతలు మరియు ప్రోత్సాహకాలు శాఖా ఎంపిక ఆధారంగా నిర్ణయించబడతాయి.

# పట్టణంలోని సమస్యలను గుర్తించండి.. పరిష్కరిద్దాం..! ... మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్







**జనసముద్రంన్యూస్, మే 14, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి, తన దృష్టికి తీసుకొస్తే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ ఛాంబర్ నందు 20వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు, డప్పు కళాకారులు నూతనంగా ఎన్నికైన చైర్మన్ మదార్ ను కలిసి, ఘనంగా సన్మానించారు. అలానే వార్డులోని సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించిన చైర్మన్.. వార్డుల్లోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సుముఖంగా ఉన్నారని.., ఇప్పటికే రూ.5 కోట్లకు పైగా నిధులతో పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పూర్తి చేశారని చెప్పారు. ప్రజా సమస్యల రహిత మున్సిపాలిటీగా మాచర్లను తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే జూలకంటి లక్ష్యమని.., మరో 11 కోట్ల నిధులతో చేయవల్సిన అభివృద్ధి కార్యక్రమాలను ఇప్పటికే గుర్తించడం జరిగిందన్నారు. మదార్ ఎంతో ఆరోగ్యం ఉండాలని పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘకాపరి రవి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ను కలిసిన వారిలో 20 వార్డు టీడీపీ నాయకులు మాచర్ల వాసు, ప్రకాశ్, దేవానంద్, డప్పు కళాకారులు జెట్టిపాలెం వెంకటేశ్, జాంబవ రాము, మంగాబాయ్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధే తారక మంత్రం.. సహకరించండి..!

- నిధుల సద్వినియోగంలో అధికారుల పాత్ర కీలకం..!

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**
పల్నాడు అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రల అమలు తీరుపై బుధవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగపర్చుకోవాలంటే అధికారుల సహకారం ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అభివృద్ధి, సంక్షేమాలను సమర్థవంతంగా అమలు పరిచినప్పుడే కూటమి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చునని ఆకాంక్షించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా, డీఆర్డీ ఏ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పీఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా,



పర్యటక రంగాలు ప్రాంతాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తేనే వెనుకబడిన పల్నాడు ప్రాంతం అనతికాలంలోనే ఉన్నతి సాధిస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ చేర్రెడ్డి మంజూల రెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ ప్రమాణం

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**



రెండవ దళిత ప్రధాన న్యాయమూర్తిగా చరిత్రలోకి..సుప్రీంకోర్టు 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్లో ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రితోపాటు, కేంద్ర మంత్రులు, ఇతర అతిథుల సమక్షంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు అభినందనలు తెలిపారు. 2019 మే 24 నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న ఆయన అనేక రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా చరిత్రాత్మక తీర్పుల్ని వెలువరించారు. సీజేఐగా ఆరు నెలలు కొనసాగి నవంబరు 23న పదవీవిరమణ చేస్తారు. సీజేఐ పీఠాన్ని అధిరోహించిన రెండో దళిత వ్యక్తిగా గవాయ్ పేరు పొందారు. మహారాష్ట్రలోని అమరావతిలో 1960 నవంబరు 24న జన్మించిన గవాయ్ 1985 మార్చి 16న న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. 2003 నవంబరు 14న బాంబే హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ గవాయ్ 2005 నవంబరు 12న శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొంది ఆ హైకోర్టు ప్రధాన ధర్మాసనం ఉన్న ముంబయితోపాటు, నాగ్పుర్, ఔరంగాబాద్, పనాజీ ధర్మాసనాల్లో సేవలందించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. గత ఆరేళ్లలో జస్టిస్ గవాయ్ సుమారు 700 ధర్మాసనాల్లో భాగస్వామ్యం పంచుకొని రాజ్యాంగ, పరిపాలన, సివిల్, క్రిమినల్ చట్టాలు, వాణిజ్య వివాదాలు, ఆర్బిట్రేషన్, విద్యుత్తు, విద్య, పర్యావరణానికి సంబంధించిన కేసులను విచారించారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి ఎమ్మెల్యే.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**



సత్తెనపల్లి రూరల్ మండలం బృగుబండ గ్రామంలో అన్నదాసు వెంకటరత్తమ్మ దశదినకార్యక్రమం లో పాల్గొని . వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు , కన్నా లక్ష్మీనారాయణ . ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**
ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం మంగళగిరిః కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారి దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం



జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పయ్యావుల కేశవ్ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన బండ్ల శ్రీనివాసరావు



**జనసముద్రంన్యూస్,మే14, మాచర్ల**
గౌరవనీయులు, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ని పల్నాడు జిల్లా మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు బండ్ల శ్రీనివాసరావు కలిసి ఆయనకు తన హృదయ పూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ జన్మదిన వేడుకలు



- **జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసిన బీజేపీ కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ**

**కదిరి,జన సముద్రం న్యూస్,మే 14:-**
కదిరి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.తొలిత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్ కి తన నివాసం లో బీజేపీ నాయకులు కలిసి గంగాధర్ కి పూలహారాలు శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కదిరి పట్టణ అధ్యక్షుడు పీట్ల రామకృష్ణ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు భారీ ఇంతియాజ్, మహిళా నాయకురాలు కృష్ణవేణి అమ్మ,జిల్లా కార్యదర్శి అశోక్ బాబు,మాజీ పట్టణ అధ్యక్షుడు కొత్త రమేష్ బాబు,రూరల్ మండల ఉపాధ్యక్షుడు రమణ,పట్టణ ప్రధాన కార్యదర్శి బుడగల హరీష్ బాబు,ఎన్ పి కుంట ఇంతియాజ్,కుటాగుల నారాయణ,శీను,బాలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఐగ్రో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించటం హర్షించదగ్గ విషయం - వెంకట్

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 14.**
మే నెల 13 వ తేదీన విడుదల చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సీ.బీ.ఎస్.ఈ. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఐగ్రో అంతర్జాతీయ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పరీక్ష రాసిన 20 మంది విద్యార్థులకి 20 మంది ఉత్తీర్ణత సాధించారు. కే.ఎస్.బి.ఎ. సాత్విక్ 500 మార్కులకు గాను 478 మార్కులతో ప్రథమ స్థానం, శ్రీ పాద శ్రీ చరణ్ 459 మార్కులతో రెండవ స్థానం, భవనం రాజశేఖర్ రెడ్డి 429 మార్కులతో మూడవ స్థానం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ మాట్లాడుతూ 2024 - 2025 సీ.బీ.ఎస్.ఈ. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించటం హర్షించదగ్గ విషయం అని, విద్యార్థులను ప్రోత్సహించి సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులను బోధించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులను పర్యవేక్షణ చేసిన పాఠశాల సిబ్బందికి పేరుపేరునా అభినందనలు తెలియజేశారు.బుధవారం పాఠశాల వైస్ చైర్మన్ పల్లబోతుల మురళి బాబు అమెరికా దేశం నుండి వర్చువల్ ద్వారా మాట్లాడుతూ 9 ఏళ్ల క్రితం




మొట్టమొదటి సీ.బీ.ఎస్.ఈ. ఉమ్మడి గుంటూరు జిల్లా పల్నాడు ముఖద్వారం అయినా నరసరావుపేటలో తమ పాఠశాల స్థాపించి లాభ ప్రేక్ష లేకుండా నిర్వహిస్తున్నామని,గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం వసతి కల్పించడం జరుగుతుందని, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ దివి శేష సాయి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని, అలాగే 2025 -26 విద్యా సంవత్సరం అడ్మిషన్స్ జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ యెండ్లూరి చంద్రబాబు, అడ్మినిస్ట్రేషన్ సిబ్బంది ఏ.జి. విశ్వనాథ్, పీసపాటి సాయిబాబా, ఏ. నాగసాయి రామ్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్ కు ఘన సన్మానం..!





**జనసముద్రంన్యూస్, మే 14, మాచర్ల**
పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ను పట్టణంలోని పలువురు ప్రముఖులు, ముస్లిం మైనారిటి నాయకులు, అభిమానులు కలిసి శు భాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేనా సమితి, ఆర్యవైశ్య సంఘం, ముస్లిం మైనారిటీ పెద్దలు పాల్గొన్నారు.

## పుట్టపర్తి పర్యాటక అభివృద్ధికి చేయూత నివ్వండి.



- **వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**
- **పుట్టపర్తి లో పలు పర్యాటక ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే,మాజీ మంత్రి, జాయ్ లూక్కాస్ కంపెనీ ప్రతినిధులు**

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 14:-**
పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా 100 వ శత జయంతోత్సవాల సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తగిన చేయుత నివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను కోరారు.పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని శిల్పారామం పుడా పరిధిలో ఉన్న పార్కు స్థలాన్ని చిత్రావతి పరివాహక ప్రాంతం ఆంజనేయస్వామి విగ్రహం, తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,సామకోటి ఆదినారాయణ,ప్రముఖ జాయ్ లుక్కాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్,రోబిన్,మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద,ప్రభుత్వ అధికారులు,పర్యాటక అధికారి నర్సయ్య,స్థానిక ప్రజా ప్రతినిధులు,టీడీపీ నాయకులతో పాటు పరిశీలించారు.పుట్టపర్తి చిత్రావతి ప్రాంతాన్ని సుందరీకరణ అభివృద్ధి పనులకు కార్పొరేట్ సోషియల్ రెస్పాన్స్ బ్యూలిటి నిధులతో అభివృద్ధి చేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయ్ లూకాస్ జ్యువెలరీ ప్రతినిధులను కోరారు.అదే విధంగా పుడా పరిధిలో ఉన్న 14 పార్కుల అభివృద్ధికి తగిన తోడ్పాటు నివ్వాలనీ విన్నవించారు.పుట్టపర్తి శిల్పారామంలో తగిన మౌలిక వసతుల కల్పనకు తగిన అభివృద్ధికి సహకారం ఇవ్వాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ టీ ఎస్ చేతన్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు జాయ్ లూకాస్ జ్యువెలరీ కంపెనీ ప్రతినిధులు జాయ్ లూకాస్,రిబిన్ తో కలసి అభివృద్ధి పనులపై చర్చించారు.తమ కంపెనీ ద్వారా పుట్టపర్తి పర్యాటక రంగ అభివృద్ధికి తగిన నిధులు ఇచ్చి సహాయ సహకారాలు అందిస్తామని ఆ కంపెనీ ప్రతినిధులు జాయ్ లుక్కాస్,రిబిన్ లు తెలిపారు. సత్య సాయి బాబా ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు.అనంతరం ప్రముఖ జాయ్ లూకాస్ జ్యూవెలరీ కంపెనీ ప్రతినిధులను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సత్యసాయి బాబా చిత్ర పటాన్ని బహుకరించి వారిని శాలువాతో సత్కరించారు.

# పీఎం సూర్య ఘర్ పథకం పై ప్రజల నుంచి విరివిగా దరఖాస్తుల ఆహ్వానించాలి




- **బ్యాంక్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి క్షుణ్ణంగా అన్ని రికార్డులు పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మే 14:-**
బ్యాంకర్లు జిల్లాలోని రైతులకు,చేనేత కార్మికులకు,ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల అర్హులైన ప్రజలకు విరివిగా రుణాలు అందివ్వాలని కలెక్టర్ చేతన్ ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2025-26 ఆర్థిక సంవత్సరమున కు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు,వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీ క్షసమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్ల భాగస్వామ్యంతో జిల్లాలో స్థిరమైన వృద్ధిరేటు సాధ నకు కృషి చేద్దామన్నారు. అర్హులైన వారికి స్టాండప్ ఇండియా పీఎం ఈజీపీ,చేనేత కార్మికులకు రుణాలకు అంద జేయాలని తెలిపారు.అన్ని రిజర్వ్ విలేజ్ వెబ్ల్యాండ్ సమస్యలను జె.సీ.తో చర్చించి సమస్యలను పరిష్కరించు కోవాలని తెలిపారు.పీఎం సూర్య ఘర్ పథకం దరఖాస్తుల గురించి సమావేశాన్ని నిర్వ హించేందుకు ఎమ్మెల్యేలు,ఆర్డీఓ,నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,డీఈఈలు, తహశీల్దార్లు,ఏపీఎం, మెప్మా మరియు బ్యాంకర్లతో సమన్వయం చేసుకోవాలని పీఎం సూర్య ఘర్ సమావేశ తేదీలు మరియు వేదిక వివరాలు ఒక వారంలోపు నాకు అంద జేయాలని ఆదేశించారు.ఈ ప్రక్రియ అంతా ఎస్ ఈ ఏపీఎస్ పీడీసీఎల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించాలని తెలిపారు.గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రుణాలు 7054 కోట్లు మంజూరు చేయడం జరిగింది. మొత్తం వ్యవసాయ రుణాలలో 9772 కోట్లు,ఎమ్ ఎస్ ఏమ్ ఈ క్రింద 1245 కోట్లు, ప్రాధాన్యత రంగాల పైన 11282 కోట్లు, మొత్తం రుణాలు 11870 కోట్ల లక్ష్యంగా,14168 కోట్లు మంజూరు చేయడం జరిగిందని.ముద్ర రుణాల మొత్తం 495 కోట్ల లక్ష్యంగా 534 కోట్లు మంజూరు చేయడం జరిగిందని.లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణ కుమార్ పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు.కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన కౌలు రైతులకు,వ్యవసాయ రంగంలో డ్రోన్ ద్వారా సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు.బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బ్యాంకు లింకేజీల కోసం లక్ష్యాలను ప్రభుత్వం కేటాయించిందని ఆ కేటాయింపులు పొందిన బ్యాంకులన్నీ కూడా నిర్దేశిత గడువులోపు లక్ష్యాలను తప్పని సరిగా సాధించాలన్నారు.అనంతరం లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి జిల్లా వార్షిక ప్రణాళిక 2025-26 పుస్తకమున్ని జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి,రోహిత్అగర్వాల్,గంగాధర్,పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు,ఎల్ డి ఎమ్ రమణ కుమార్,ఉద్యానవన శాఖ చంద్రశేఖర్,మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి,డిక్కీ ప్రతినిధి వెంకట్ రమణ,గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి,శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ,బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ మేనేజర్ అనురాధ,ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుతోళ్ళ రామకృష్ణ తో కలిసి అమ్మవారి దర్శనం



**జనసముద్రంన్యూస్, మే 14, వెల్దుర్తి**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని రచ్చమల్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు గ్రామ టీడీపీ నాయకుడైన ఉప్పుతోళ్ళ రామకృష్ణ తో కలిసి దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలో గల నీలంపాటి లక్ష్మీ అమ్మవారి ని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ పాటూరు గంగిరెడ్డి కి ఘనంగా సన్మానం




**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ మే 14**
ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు చైర్మన్ ఒంటిమిట్ట బిజెపి మాజీ అధ్యక్షుడుపాటూరు గంగిరెడ్డి కి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో ఘనంగా సన్మానం జరిగింది ఈ సన్మానం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్రమంత్రి సత్య కుమార్ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నా గోతు రమేష్ నాయుడు చేతుల మీదుగా ఈ సన్మానం జరిగింది ఈ సందర్భంగా పాటూరుగంగిరెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తనకు సన్మానం జరగడం సంతోషకరమన్నారు సోమశిల వెనుక జలాలు నుండి ఒంటిమిట్ట చెరువుకు శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో చేసిన పైపులైను పనులు నాసిరకం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందడం లేదని ఆరోపించారు ఒంటిమిట్ట చెరువు పైపులైన్ పనులు పునరుద్ధరించడానికి నిధులు మంజూరు చేయాలని మంత్రులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జి పాల్గొన్నారు